# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 08 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 70 పేజీలు 08 వెల : 6/-


## హిమాచల్‌లో ఘోర ప్రమాదం..

టెక్నాలజీ గాడ్జెట్లు ఎలక్ట్రానిక్స్

**టూరిస్టు బస్సుపై విరిగిపడిన కొండచరియలు**

**18 మంది మృతి..కొనసాగుతున్న సహాయక చర్యలు**

బిలాస్‌పూర్: హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ టూరిస్టు బస్సుపై కొండచరియలు విరిగిపడిన ఘటనలో 18 మంది మృతి చెందారు. అయితే ప్రమాద సమయంలో బస్సులో 30 నుంచి 35మంది ఉన్నట్టు సమాచారం. శిథిలాల కింద చిక్కుకు పోయిన వారిని రెస్క్యూ సిబ్బంది బయటకు తీసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. హర్యానాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్‌ప్రదేశ్‌లోని ఘుమర్విన్‌కు ఓ ప్రయివేటు టూరిస్టు బస్సు బయలుదేరింది. ఝుండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకోగానే కొండచ రియలు విరిగి బస్సుపై పడ్డాయి. దీంతో బస్సు శిథిలాల కింద చిక్కుకుపోయింది. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన బృందాలు పలువురిని ప్రాణాలతో బయటకు తీశాయి. ఈ ఘటనపై సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు.





## సమ్మక్క వర్శిటీకి రూ.800కోట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా స మ్మక్క–సారక్క ఏర్పాటవుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. రూ.800 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. గిరిజన భాషలైన కోయ, బంజారా, గోండుతో రూపొందించిన లోగోను మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు అధికంగా ఉండే ప్రాంతంలో సమ్మక్క–సారక్క సెంట్రల్ ట్రైబల్ రిసెర్చ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఇది దేశంలోనే అత్యుత్తమ రీసెర్చ్ వర్సిటీగా నిలుస్తుందన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవడానికి అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణలో హిందీ, మరాఠాతో పాటు స్థానిక భాషలనూ మెరుగుపరిచేందుకు ఈ ట్రైబర్ యూనివర్సిటీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ వర్సిటీ గురించి విభజన చట్టంలో పొందుపరచనప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన తెలిపారు. తానూ ఈ వర్సిటీని సందర్శిస్తానని, అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భరోసా ఇచ్చారు.ఇదిలాఉండగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక సమ్మక్క–సారక్క పేరిట యూనివర్సిటీని నెలకొల్పడం తెలంగాణ ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వర్సిటీకి ఎనిమిది వందల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్సిటీ ద్వారా విద్యా రంగంలో తెలంగాణకు మరింత పేరు ప్రఖ్యాతులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం

- హైకోర్టులో బలమైన వాదన వినిపిద్దాం
- బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం
- జీవో 9 నిలబడుతుందనే నమ్ముతున్నా
- ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదిస్తారు
- విచారణను బీసీ మంత్రులు పర్యవేక్షించాలి
- ఇంప్లీడ్ అయినవారు అందుబాటులో ఉండాలి
- మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- హైకోర్టు తీర్పు తర్వాత మరోసారి భేటీకి నిర్ణయం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో చట్టపరంగా చేయాల్సిందంతా పద్ధతి ప్రకారం చేశామని, దీనిపై హైకోర్టులో జరిగే విచారణలో బలమైన వాదనలు వినిపిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. న్యాయస్థానాల సూచనలకు అనుగుణంగా కులగణన సర్వే నిర్వహించి.. ఎంపిరికల్ డాటా ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించామన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 న్యాయసమీక్షకు నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హైకోర్టులో బుధవారం విచారణ జరుగుతున్న సందర్భంలో బీసీ మంత్రులంతా అక్కడే ఉండి పర్యవేక్షించాలని సూచించారు. జీవో 9ను కొట్టివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రిజర్వేషన్‌కు అనుకూలంగా అఫిడవిట్ ఇచ్చి.. కేసులో ఇంప్లీడ్ అయినవారు కూడా విచారణ సందర్భంగా అందుబాటులో ఉండాలన్నారు. సమావేశం నుంచే ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీకి ఫోన్ చేసి.. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు ఆయనకు వివరించారు. కాగా, సింఘ్వీ వర్చువల్‌గా వాదనలు వినిపించనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు సానుకూలంగా స్పందిస్తుందన్న నమ్మకాన్ని సమావేశంలో పాల్గొన్న నేతలు, మంత్రులు వ్యక్తం చేశారు. స్పందన సానుకూలంగా లేకపోతే ఏం చేయాలన్న చర్చ కూడా జరిగింది. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ ప్రకటించి ముందుకెళ్లాలా? లేక న్యాయపోరాటం కొనసాగించాలా? అన్నదానిపై చర్చించారు. ఒకవేళ హైకోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే.. వెంటనే సమావేశమై నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు. దీంతోపాటు రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుపై కూడా ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చర్చించారు. రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని మిగతా 8లో..

## వీరుడా... నీకు వందనాలు!

6లో..



## దగ్గు సిరప్‌తో మరణాలపై జ్యుడీషియల్ దర్యాప్తు కోరుతూ పిటిషన్




**న్యూఢిల్లీ :** మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలపై దర్యాప్తు చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలైంది. జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని పిటిషన్ పేర్కొంది. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌లో ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని కూడా కోరారు. పరిశ్రమల్లోని ద్రావకాల్లో వినియోగించే పారిశ్రామిక ద్రావకాలలో వినియోగించే విషపూరిత రసాయనం డైథిలిన్ గ్లైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ చేపట్టాలని, మెడిసిన్ తయారీకి సూచనలను జారీ చేయాలని కోరింది. ప్రస్తుతం నిషేధం విధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి విక్రయాలు, పంపిణీ జరగకుండా అడ్డుకోవాలని సుప్రీంకోర్టును కోరింది. సిరప్‌లను విషపూరితం కాలేదని నిర్ధారించేందుకు ఎన్ఎబిఎల్ ప్రయోగశాలకు పంపాలని పిటిషన్ కోరింది. మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ కోల్డ్రిఫ్‌తో 14మంది చిన్నారులు మరణించిన సంగతి తెలిసిందే. కోల్డ్రిఫ్ సిఫారసు చేసిన ప్రభుత్వ వైద్యుడు, తమిళనాడుకు చెందిన తయారీదారుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి మధ్యప్రదేశ్ పోలీసులు ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది.

## రెండేళ్లలో తుమ్మిడిహట్టి..

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

డిసెంబర్ 2027 నా టికి తుమ్మిడిహట్టి, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రా జెక్టులను పూర్తి చేయడంపై అత్యధిక ప్రాధాన్యం ఇ స్తోందన్నారు. ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి భాగాన్ని మొదటి అంశంగా తీసుకుంటూ ఇం జనీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ కాలువ మార్గాలను పరిశీలిస్తున్నాయని, ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే నిర్ణయం అక్టోబర్ 22 నాటికి తీసుకుంటామన్నారు. మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో విస్తృత సమీక్షా స మావేశం నిర్వహించిన అనంతరం ఉత్తమ్ మీడియా తో మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత, చేవెళ్ల సుజల శ్రవంతి ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 08-10-2025
2

## తెలంగాణ జాగృతిలో కామారెడ్డి బీఎస్పీ నేతలు చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కామారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ జాగృతిలో కామారెడ్డి జిల్లా బీఎస్పీ నాయకులు చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సురేశ్ గౌడ్, ఎల్లారెడ్డి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బీఎస్పీ నాయకుడు తలారి బాలరాజ్ జాగృతిలో చేరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బడుగు, బలహీనవర్గాల పక్షాన కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటాలకు మద్దతునిచ్చేందుకే జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, నాయకులు సంపత్ గౌడ్, నరేశ్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ ...

### బీసీ రిజర్వేషన్ అడ్డుకునే వారిని తరిమికొడతాం...

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీలకు ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తరుణంలో కొందరు అగ్రవర్ణాలు కోర్టులో కేసులు వేయడానికి నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు పూలాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ కుల సంఘ నాయకులు, సభ్యులు అందరూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కొన్ని వేల సంవత్సరాల తర్వాత న్యాయబద్ధంగా మాకు రావలసిన హక్కులు ఇప్పుడు రాబోయే తరుణంలో అగ్రవర్ణ కులాలకు చెందిన కొందరు కేసులు వేసి దానిని ఆపాలనుకోవడం రాజ్యాంగ ద్రోహమే అవుతుందని నరాల సుధాకర్ అన్నారు. బీసీలకు ద్రోహం చేసే ఎవరిని కూడా వదిలే ప్రసక్తి లేదు, బీసీ రిజర్వేషన్లకు అడ్డువచ్చే ప్రతి ఒక్కరిని నడి వీధిలో నిలబెడతాం, మా హక్కులను కాపాడుకుంటాం.. అని సుధాకర్ అన్నారు. కొన్నివేల సంవత్సరాల నుంచి అప్రకటిత రిజర్వేషన్లను పొందుతున్న అగ్రవర్ణాలు ఇప్పుడు బీసీలకు వస్తున్న రిజర్వేషన్లను చూసి ఓర్వలేక పోవడం ఇది భారతీయ తత్వాన్ని అవమాన పరచడమే అని అన్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని, భారత దేశ ఐకమత్యాన్ని అవహేళన చేయడమే అని అన్నారు. బీసీ కులస్తులు ఏనాడు కూడా అగ్రవర్ణాలకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వ్యతిరేంకించలేదని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పైన బీసీ కులస్తులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు కానీ ఈరోజు బీసీలకు ఈ ప్రభుత్వం కల్పిస్తున్న 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కొందరు అగ్రకులాల వారు కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేయడం అన్యాయం అని అన్నారు. రిజర్వేషన్లను అడ్డుకునే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మా హక్కులను మేము కాపాడుకుంటామని సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, శంకర్ అజయ్, బసవ సాయి, శ్రీలత, ఆర్టీసీ శ్రీనివాస్, వాసం జయ, రుక్మిణి, సదానంద్, బాలన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి జరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## "ఒక్కొక్క డెడ్ బాడీ ఒక ప్రొఫెసర్‌తో సమానం"

### మందుల తయారీకి మానవ శరీరమే మూలం

### నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ లింగం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డెడ్ బాడీ లేనిదే మందులు తయారు చేయడం సాధ్యం కాదని, మరణానంతరం మృతదేహాన్ని కాల్చడమో, పాతి పెట్టడం కంటే మెడికల్ కాలేజ్ లకు దానం చేస్తే విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపయోగం ఉంటుందని, దీని మూలంగా నైపుణ్యం గల వైద్యులను భావితరాలకు అందించగలుగుతామని నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ లింగం అన్నారు. మంగళవారం సుభాష్ నగర్ లోని పెన్షనర్ భవన్ లో జరిగిన బాడీ అవయవ దాన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో 10 లక్షల 50 వేల మంది అంధులు ఉన్నారని, ప్రతి సంవత్సరం మన దేశంలో కోటి మంది మరణిస్తే కేవలం 27 వేల మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారని, ఒకవేళ నేత్రదానం చేసిన కోట్లాదిమందికి చూపు తెప్పించే అవకాశం ఉందని, ఆయన అన్నారు. అన్ని రకాల వ్యాధులు ఉండి 100 ఏళ్ల వయస్సు వారు కూడా నేత్రదానం చేయచ్చని ఆయన అన్నారు. చనిపోయిన వారి పైనే వైద్య విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారని, ఒక్కొక్క డెడ్ బాడీ ఒక ప్రొఫెసర్ తో సమానమని ఆయన అన్నారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కే. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు మాట్లాడుతూ మత విశ్వాసాలు, కులచారాలు వీటన్నిటినీ పక్కన పెట్టి మానవులకు ఉపయోగపడే పునర్జన్మ నిచ్చే డెడ్ బాడీ అవయవ దానం ఇలాంటి కార్యక్రమాలకు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, శిరప హనుమాన్లు, నర్సింలు, బాడీ డొనేషన్ ఇచ్చిన పెద్ది వెంకట్ రాములు, సంధ్య, అవయవ దానం చేసిన అంది సాయిలు, అనురాధ, సుధాకర్, నాగేశ్వరరావు, పురుషోత్తం, తదితరులు మాట్లాడారు. ఇందులో భాగంగా పలువరు వక్తలు మాట్లాడుతూ నేత్రదానాన్ని కుటుంబ సాంప్రదాయంగా మార్చాలని, బ్రెయిన్ డెడ్ కేసుల్లో అవయవ దానానికై కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని, దేహదానంతో భావి వైద్యుల విద్యా పరిశోధనలకు సహకరించాలని, దీనికోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది.

## వాల్మీకి సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 9వ డివిజన్ సంతోష్ నగర్ లో అది కవి వాల్మీకి జయంతి వాల్మీకి సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు జరిపారు. వాల్మీకి సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు బోథ్ కిషన్, జింజోట్ కిరణ్ మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు జరుపుతున్నామని తెలిపారు. కుల మత బంధాలు వాల్మీకి రామాయణాన్ని రచించడం గర్వాంగా ఉందని, సమాజంలో సగటు మనిషి ఎలా బ్రతకాలో సందేశాన్ని ఇచ్చారని, గురువు లేనిదే జీవితం వ్యర్థమని, గురువు స్థానం గొప్పదని వాల్మీకి అన్నారని తెలిపారు. జయంతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీతల మాత ఆలయ కమిటీ సభ్యులు, వాల్మీకి సమాజ్ నిర్వాహకులు, యువతీ యువకులు, నగర వాసులు పాల్గొన్నారు.

## కొమురంభీంకు ఘన నివాళులు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కులకోసం పోరాడిన అడవి బిడ్డ పోరాట యోదుడు కొమురం భీం 85 వ వర్ధంతి వేడుకలు మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ. సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించరు. అనంతరం అయన మాట్లాడుతు కొమురం భీమ్ పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని, అయాన ఆశయ సాధనకోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. స్వపరిపాలన కోసం, ఆదివాసీ హక్కులకోసం ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప వీరుడు కొమురం భీం అని గుర్తుచేశారు. తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడి గిరిజనుల హక్కుల సాధనకోసం కృషిచేసిన భీం పోరాట స్ఫూర్తి నేటికీ ఆదర్శమని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన అభ్యున్నతి ప్రత్యేక కృషిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదివాసీ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనందరావు, ఎన్ఎస్ యుఐ మావల మండల్ అధ్యక్షులు మరసుకోలా గౌతం, మావల మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు రేండ్ల రాజన్న, కొరటి ప్రభాకర్, అలీమ్ ఖాన్, సముల ఖాన్, ఫెరోజ్ ఖాన్, ఎమ్ డి వసీం, ఆఫస్సార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

### ఐదు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లాలోని 104 ఉద్యోగులను నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా వారికి రావలసిన ఐదు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో 104 ఉద్యోగుల సమస్యల పైన అదనపు కలెక్టర్ కు, డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో 104 ఎఫ్ డి హెచ్ ఎస్ లో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బందిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ 104 ఉద్యోగులను పునః నియామకల కింద మెడికల్ కాలేజ్ కామారెడ్డి జిల్లాకు సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో ఇందుకు సంబంధించిన పోస్టులలో 104 ఉద్యోగులకు స్థానం కల్పించాలని, వీరికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో గల ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల పై, ఖాళీగా ఉన్న పోస్టుల పైన విచారణ జరిపించి తగిన ఖాళీలను గుర్తించి ఆయా ఖాళీ పోస్టులలో వారికి సర్దుబాటు చేయాలన్నారు. అదేవిధంగా గత 6 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతూ, స్కూల్ ఫీజులు, ఇల్లు అద్దె కట్టలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరికి ఏదైనా ఇతర బడ్జెట్ నుంచి 5 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి టీ. రమేష్, జె. ప్రసాద్, సంధ్య, కృష్ణ, గంగాధర్, జీవన్ రెడ్డి, మోహన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు 20% టికెట్లు కేటాయించాలి!

### డోర్నకల్ యువజన కాంగ్రెస్ తరపున యువ నాయకత్వానికి పెద్దపీట

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు శాగంటి సందీప్ జాబితా సమర్పణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ ఇ



స్థానిక సంస్థల ఎన్నికల దిశగా డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కీలక ముందడుగు వేసింది. యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో, డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్ నియోజకవర్గంలోని ప్రతిభావంతమైన యువ నాయకుల జాబితాను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం 20 శాతం టికెట్లు యువతకు కేటాయించాలని కోరాం. పార్టీ భవిష్యత్తు యువతదే, వారికి అవకాశం ఇస్తేనే కాంగ్రెస్ బలోపేతమవుతుంది" అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి కూడా యువజన శక్తిని ప్రోత్సహించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో డోర్నకల్ యువజన కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది.

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

### ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

న్యూఢిల్లీ వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధన లకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హో ంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదా నం 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగ నిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయ వాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది.

## బి ఆర్ఎస్ లో చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ సమక్షంలో దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి గుమ్మడవెల్లి మహేందర్ శ్రీకాంత్ మహేష్ చరణ్ మనోజ్ గుండగాని యాకయ్య కురియవుల గణేష్ ప్రవీణ్, విజయ్ నవీన్ మనోజ్ సురేష్ సమక్షంలో చేరినారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 08-10-2025



# రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలి

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చింతకాని మండల నాయకులతో సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, రైతు నాయకులు మంకేన రమేష్,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, రైతు నాయకులు గడ్డం శ్రీను, సొసైటీ చైర్మన్ తాత ప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు, యువజన నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు, మాజీ సర్పంచ్ చట్ల సురేష్, యువజన నాయకులు కోపూరి నవీన్, నమవరం మాజీ సర్పంచ్ కొండలు, తిరుమలాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు, మైనార్టీ నాయకులు శిలర్, కొదుమూరి పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు,ప్రొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు రంగారావు, లచ్చ గుడెం గ్రామ శాఖ గురిజాల కృష్ణయ్య తదితర చింతకాని మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# కండువా మార్చిన నాదెండ్ల



టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తిమినేనిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నాదెండ్ల వెంకటేష్ టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది .కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్

మాక్లూర్ మండలం దుర్గానగర్ గ్రామ బాధిత కుటుంబానికి రూ.2 లక్షల 50 రూపాయల ఎల్ఓసిని ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అందించారు. దుర్గానగర్ వాస్తవ్యులు బల్లగిరి వెంకాయమ్మగ, ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి ద్వారా రూ.2,50,000ల ఎల్ఓసి కాపీని స్వయానా బాధిత కుటుంబ సభ్యులకు పీవీర్ భవన్ కార్యాలయంలో స్వయానా అందజేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి బాధిత కుటుంబద్దభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాక్లూర్ మండల మీడియా ఇంచార్జ్ జైల్సింగ్, రాముడు, సుధాకర్, పుల్లయ్య,గుంజలి. గ్రామానికి చెందిన సోనియర్ నాయకులు శ్రీను నందిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరియించాలి

**ఎసిపి రాజా వెంకట్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందస్తుగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను గుర్తించి, అక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేంచారు.గ్రామ పోలీస్ అధికారులు తగ్రామాల్లో ఎల్లప్పుడూ నిఘాఉంచి, ఏవైనా అనుమానాస్పద పరిస్థిలు గమనించినపుడు వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహారించాలని ఏసీపీ సూచించాసారు. ఏసీపీ తోపాటు సి ఐ శ్రీనివార్, మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో పరామర్శించారు. ఇటీవల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఎమ్మెల్యేల వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దసరా ఛాలెంజ్‌లో ద్వితీయ స్థానంలో నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్

**సిబ్బందిని అభినందించిన రీజినల్ మేనేజర్ జోష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగ కాలం సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 6 వరకు మొత్తం కాలంలో నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ స్థిరమైన ప్రగతిని కొనసాగించింది. షెడ్యూల్ సర్వీసెస్ కి అదనంగా 566 ప్రత్యేక బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రాంతం ఆదాయ పరంగా లక్ష్యాన్ని మించి సాధించింది.హెడ్ ఆఫీస్ స్థాయిలో టార్గెట్ రూ.18.00 కోట్లుగా నిర్ణయించగా రూ.19.53 కోట్లు వసూలు చేసి మంచి ఫలితాలను నమోదు చేసింది. నిజామాబాద్ ప్రాంతం టార్గెట్ రూ.1.17 కోట్లు కాగా రూ.1.19 కోట్లు సాధించ డం విశేషం. ఇందులో భాగంగా డిపో టార్గెట్ (రూ.లక్షలు)సాధనలో ఆర్మూర్ 13.98, 17.30 బోధన్ 21.23, 22.25 నిజామాబాద్ - (1)21 10,24.26, నిజామాబాద్ - (2) 29.25, 24.61, బాన్స్వాడ 11.59, 12.55, కామారెడ్డి 19.86, 18.13. మొత్తం 117.01, 119.10గా నమోదయింది. దసరా పండుగ రోజుల్లో ప్రజల రద్దీని సమర్థవంతంగా ఎదుర్కొని అదనపు సర్వీసులు నడపడం వల్ల ఈ విజయాన్ని సాధించినట్లు, దసరా పండుగ సమయంలో కూడా అధిక వాహనాలు నడిపి ప్రజలకు సకాలంలో సేవలు అందించినందుకు డ్రైవర్లు, కన్డక్టర్లు, డిపో సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకుంటు టీజిఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా, డిప్యూటీ రీజినల్ మేనేజర్ యస్. మధు సూదన్, పి.ఓ టి. పద్మజ, ఏ.ఓ పరమాత్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ ధన్యవాదాలు తెలిపారు. అధికార సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి



**ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతిఒక్కరు పనిచేయాలి..**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసి విజయం సాధించాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, ఎర్రగడ్డ డివిజన్ ముఖ్యనాయకులతో కూకట్ పల్లి ఏమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాటించాల్సిన అంశాలపై చర్చించారు. కార్పొరేటర్లు అందరూ తమకు కేటాయించిన కాలనీలలో బూత్ లవారీగా ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, నగరంతో పాటు తెలంగాణలో జరిగిన అభివృద్ధి వివరించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరించాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా ఓటర్లలో అవగాహన కల్పించాలని కోరారు. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు. గల్లీ స్థాయిలో కార్నర్ మీటింగ్ లు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. పాదయాత్రలు చేపట్టి ప్రజల్లో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒక్కటిగా ఉన్నాయని బీఆర్ ఎస్ పార్టీ మాత్రమే ప్రజలకోసం తెలంగాణ కోసం పోరాడుతుందని అన్నారు...

# సనాతన ధర్మం పేరుతో న్యాయ వ్యవస్థపై దాడి, ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘోర సంఘటనలో, ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండిస్తుంది.ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదు,భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క మూల స్తంభాలపై, రాజ్యాంగంపై, న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా భవిస్తునము. లాయర్ రాకేష్ కిశోర్ అనే వ్యక్తి, సనాతన ధర్మం అవమానించ బడింది అనే పేరుతో షూ విసిరిన ఘటన, మరియు తనచర్యకు దేవుడే ప్రేరణఅని చెప్పిన వాఖ్యాలు భారత సమాజంలో విస్తరిస్తున్న తప్పుడు మతపరమైన ప్రేరేపణలగా భావిస్తున్నము. ఇలాంటి హింసాత్మక చర్యలు మనదేశంగర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమన్యాయం, సౌభ్రాదుత్వం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయి. ఇటు వంటి చర్యలు భారతదేశ లౌఖీకత్వానికి అవమానం మరియు భారతదేశ ప్రతిష్టను దెబ్బ తీయడమే. ఇసంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్, స్వేరోస్ అనుబంధ సంఘాలు ఖండించాల్సిందిగా ఆదేశిస్తూ, అన్ని మండల కేంద్రాలలోప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెల పాల్సిందిగా కోరు తున్నాం. దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని స్వేరోస్ మధిర నియోజక వర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో రాజేష్, ముస్తఫా, చెరుకు పల్లి కిరణ్సం జయ్, సిద్దు, శ్రీనివాస్ ,సంజీవరావు, పాడిశాల వెంకన్న, గంధం వెంకటేశ్వర్లు, రాజేష్ కోలికపోగుపాల్గొన్నారు.

# 'మతోన్మాది రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలి'

**కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలు**

**చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి పులాంగ్ చౌరస్తాలో నిరసన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా నిజామాబాద్ పట్టణంలోని ఫూలంగ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై ష్యు తో దాడి జరిపిన మతోన్మాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఐక్యంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, జామతే ఇస్లామిహింద్ నాయకులు షేక్ హుస్సేన్, బిసి యువజన సంగం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, సిక్కు నాయకులు బిరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
08-10-2025
4

# దేశభక్తి, ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

**ఎడపల్లి ఖండ కార్యవాహ పర్షయ్య సూచన...**

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో దసరా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎడపల్లి ఖండ కార్యవాహ పర్షయ్య మాట్లా డుతూ... ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం కోసం, దేశ భద్రత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.విజయదశమి, ఆరెస్సెస్ స్థాపన విజయదశమి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ,ఈ పవిత్రమైన రోజునే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించబడిందని గుర్తు చేశారు. నవరాత్రులు దేవీ ప్రతిష్టను చాటి చెబుతాయని,విజయాన్ని సాధించిన రోజు విజయదశమి అని పేర్కొన్నారు.సనాతన ధర్మంలోని పాండవులు,రామాయణంలోని ఘట్టాలను ఉదహరిస్తూ,మన ధర్మాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్ఘాటించారు. సంఘ్ చారిత్రక నేపథ్యం, లక్ష్యం ఆరెస్సెస్ యొక్క చారిత్రక నేపథ్యాన్ని పర్షయ్య వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 70దేశాల్లో 50 వేలకు పైగా శాఖలతో, దేశంలోని అనేక అంశాలలో సంఘం క్రియాశీలకంగా ఉ oదని తెలిపారు. దేశంలో ఎన్నో పార్టీలు పుట్టి అంతరించి పోయాయని, కానీ సంఘం ఏ లక్ష్యంతో ప్రారంభమైందో అదే కార్యాచరణతో నేటికీ నడుస్తోందని స్పష్టం చేశారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కే.బీ. హెడ్గేవార్ చిన్ననాటి నుంచే దేశభక్తి కలిగి ఉండేవారని, ఆయన సంఘం స్థాపించడానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. చంపడం, చావడంతో సమస్య పరిష్కారం కాదు, మనుషులకు వైద్యం చేయకుండా సమాజానికి వైద్యం చేస్తాను అంటూ హెడ్గేవార్ తన పూర్తి సమయాన్ని సంఘం కోసం కేటాయించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం పోవడానికి కారణాలపై లోతుగా ఆలోచించి, హిందువులలో ఐక్యత సాధించడమే లక్ష్యంగా 1925లో నాగ్‌పూర్‌లో సంఘాన్ని ప్రారంభించారని చెప్పారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన విశ్వసించారని అన్నారు. రోజువారీ వ్యాయామం ఇంట్లో చేస్తే స్వార్థం అవుతుందని, అదే మైదానంలో చేస్తే శాఖ అవుతుందని ఆయన నిర్వచించారని తెలిపారు.పాకిస్తాన్, చైనా యుద్ధాల సమయంలో స్వయంసేవకుల పాత్ర, రామమందిర నిర్మాణం, అమర్నాథ్ తీర్థయాత్ర వంటి కీలక అంశాలలో సంఘం చేసిన సేవలను పర్షయ్య వివరించారు. రామసేతు ఉనికిని నిరూపించడానికి సమితితో కలిసి సంఘం పనిచేసిందని,అలాగే తిరుపతి ఏడు కొండలు కాదు, రెండు కొండలు అంటూ వైఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవోను రద్దు చేసేంత వరకు ఉద్యమించిందని గుర్తు చేశారు. స్వయంసేవకులలో నిష్కళంకమైన దేశభక్తి, ధర్మనిష్ఠ కేవలం సంఘం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.సంఘ శతాబ్ది ఉ త్సవాల్లో భాగంగా ఆయన పంచ పరివర్తన గురించి వివరించారు. ప్రతి ఇంట్లో దేవుని ఫోటో ఉంచి దీపం పెట్టాలని, ధార్మిక గ్రంథాలు ఉండాలని సూచించారు. వారంలో ఒకసారి గుడికి వెళ్లడం, సంవత్సరానికి ఒక తీర్థయాత్ర చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అంటరాని తనం ఉండకూడదని, మనిషిని మనిషిగా చూడాలని, అంటరానితనం లేని కుటుంబంగా ఉండాలని చెప్పారు. కలిసి భోజనం చేయడం ద్వారా కొన్ని అనర్థాలు తొలగిపోతాయని తెలిపారు. విదేశీ వస్తువులకు బదులుగా స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌ను నిషేధించా లని, చెట్లను, నీటిని కాపాడాలని పిలుపునిచ్చారు. చట్టాలను గౌరవించాలని, నిజాయితీగా పన్నులు చెల్లించాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.ఆరెస్సెస్ కార్యకర్తలు గద్ద సాయిలు, వినోద్, హేమన్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించలి

**టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్07



జిల్లాలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలని టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో అయాన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ వినియోగం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రాణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు .ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్ పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్ మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గంగారెడ్డి, మునిపల్లి చిన్న సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ ఆయుధాలు అప్పగించాలి

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వారు అర్మ్స్ లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ అర్మ్స్ యాక్టు 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అర్మ్స్ లైసెన్స్ పొంది ఉన్నవారు వారి లైసెన్స్ ఆయుధాలను సంబంధింత పోలీస్ స్టేషన్లలో ఈనెల 10 లోపు జమ చేయ వలసినదిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. ఎవరయిన లైసెన్స్ ఆయుధాలు జమ చేయనట్లయితే వారిపై అర్మ్స్ యాక్టు ప్రకారంగా చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎవరైతే ఆ ఉత్తర్వుల నుంచి మినహాయింపు పొందగోరుతారో వారు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని సంబంధిత వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన పి.ఏ.సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో బోయ కిషన్ ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పి.ఏ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.ఏ.సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచానికి నీతి, ధర్మం, సత్యం అనే విలువలను అందించిన పవిత్ర గ్రంథం. ఆయనను సంస్కృత సాహిత్యానికి ఆదికవిగా గుర్తిస్తారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి మనిషికి స్ఫూర్తిదాయకం. ఆయన బోధించిన సత్యనిష్ఠ, ధర్మపరాయణత మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకమన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ వాల్మీక రామాయణంలో 23 వేల శ్లోకాలు, 7 కాండాలు ఉన్నాయని, ఇది భారతీయ వ్మాయంలో ఆదికావ్యంగా నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశానుసార%శీ% అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్ర రావు ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీ మద్రామాయణ మహాకావ్య సృష్టికర్త శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి అని, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాడిగా అడవిలో పెరిగి, సప్త ఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహానీయుడు వాల్మీకి అని, ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆదర్శవంతమైన జీవితం గడపడంతో పాటు సమాజ శ్రేయస్సుకు అవసరమైన జీవన సూత్రాలను, రామాయణం ద్వారా వాల్మీకి బోధించారని తెలియజేశారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్ అహ్మద్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ లు శ్రీనివాస్, తిరుపతి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్ ఎస్. వీరయ్య, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి, సి.ఎస్.బి, ఐ.టి కోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్‌చెరు

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, వినమ్ర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలతో మన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను అనుసరించి నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షికి మనం అందించే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్లు రమేష్, కిరణ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావు, ఆర్ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియెల్ తదితర అధికారులు, అలాగే డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ దేవస్థానాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం నందు స్వామివారిని, అమ్మవారిని దర్శనం చేస్కోని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.



# అమీన్‌పూర్ పురపాలక కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్‌చెరు



మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అమీన్‌పూర్ పురపాలక కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఆయన చేసిన సాహిత్య, ఆధ్యాత్మిక సేవలను స్మరించారు.వాల్మీకి మహర్షి రచించిన రామాయణం సమాజానికి నీతి, ధర్మం, సత్యం అనే విలువలను బోధిస్తూ మన దేశ సాంస్కృతిక వారసత్వానికి వెలుగునిచ్చిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద కొనసాగుతున్న రిజర్వాయర్ పనులను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. నీటి ప్రవాహాలతో కూడిన వాగులు, ఎత్తైన కొండ ప్రదేశాలను కాలి నడకన దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లూయిస్ ల నిర్మాణానికి అవసరమైన స్థలం విషయమై రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం నెలకొని ఉన్న ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. టోపో షీట్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా స్థల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో సర్వే పూర్తి చేయాలని ఇరు శాఖల అధికారులను ఆదేశించారు. స్లూయిస్ ల నిర్మాణానికి అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. అప్పటి లోగా రిజర్వాయర్ కు సంబంధించిన ఇతర పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈ.ఈ రాజశేఖర్, ఎఫ్.డీ.ఓ సుధాకర్, తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
08-10-2025


## రోడ్డు భద్రత.. మన అందరి బాధ్యత!లిలి

**ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ**

**ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం మల్కం చెరువు వద్ద రోడ్డు భద్రతపై ప్రజా అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భారత్ గౌడ్, డీసీసీ సెక్రటరీ సురేష్ గౌడ్, శశాంక్, ట్రాఫిక్ డీసీపీ మాధాపూర్, ఏసీపీ మాధాపూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణ భద్రత కోసం హెల్మెట్ ధరించడం చాలా ముఖ్యం. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. రోడ్డు భద్రత చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా సామాజిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తాయి. శ్రీకృష్ణ యూత్ ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుంది అని తెలిపారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

**టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలని టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో అయాన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ వినియోగం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాల న్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రాణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహిం చే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు .ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు చెప్పిన టిఎన్ జివోఎస్ ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మంగళ వారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గవర్నమెంట్ టిఎన్ జివోఎస్ ఉద్యోగులు, ఆర్గనైజేషాన్ సభ్యులు, మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సభ్యులందరికీ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సమన్వయంతో, నిబద్ధతతో పని చేసి ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి వో ఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

జల్, జంగల్, జామిన్ ఆదివాసుల హక్కుల కోసం పోరాడి వీర మరణం పొందిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ 85 వ వర్ధంతి సందర్భంగా మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కేంద్రం లోని కొమురం భీం విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాజర్షి ష,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా భీమ్ త్యాగాలను వారు కొనియాడారు.



## ఎమ్మెల్యేకు ప్రజల మీద ప్రేమ కాదు.. అది ఎన్నికల ఎత్తుగడ..

**కావాలనే కమాన్ నిర్మాణం లో ఆలస్యం- ఇదంతా ఎన్నికల డ్రామా..**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు ఎం.యుగంధర్ రెడ్డి..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఫిరోజ్ గూడ కమాన్ నిర్మాణంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర నిర్లక్ష్యం కావాలనే చేసి తాను అనుకున్న పథకం ప్రకారమే తాజాగా కమాన్ నిర్మాణం పూర్తి చేశాడని, ఇది కేవలం త్వరలో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికలకు సంబంధించిన ఎత్తుగడలే తప్ప ప్రజల మీద ఆయనకు నిజమైన ప్రేమ లేదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించినట్లయితే నిధులు రావడంలో ఆలస్యం జరుగుతుంది, కానీ ఎమ్మెల్యే తన జేబులో నుండి సొంతంగా డబ్బు ఖర్చుచేసి నిర్మాణం చేపట్టడంలో ఆలస్యం ఎందుకు జరిగిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తలచుకుంటే కమాన్ నిర్మాణం వ్యయానికి సంబంధించి సదరు నిర్మాణదారుడికి ఒకే సారి డబ్బు చెల్లించగల సత్తా ఉందన్నారు. కానీ అలా చేయకుండా నిర్మాణంలో ఆలస్యం చేస్తే ప్రజలు సార్..కమాన్ నిర్మాణం ఏమైంది.. జర..చూడండి సార్.. అని బ్రతిములాడుకునే పరిస్థితికి తీసుకెళ్లాడని తెలిపారు. స్థానిక ఫిరోజ్ గూడా నివాసితులు అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఇది నిజమా కాదా, ఎమ్మెల్యే చెప్పాలి అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు గానీ, స్థానికేతరులు గాని, ఒక్కసారి ఆలోచించండి.. ఎమ్మెల్యే దగ్గర డబ్బులు లేవా? ఉన్నాయా? డబ్బులు లేక పోతే మరి ఎందుకు సొంత నిధులతో నిర్మిస్తానని మాట ఇచ్చావు, డబ్బులు ఉంటే మరి ఒకేసారి పేమెంట్ చేస్తే సరిపోయెది, చకచకా పనులు పూర్తి అయి ఒక మూడు నెలల లోపే కమాన్ నిర్మాణం పూర్తి అయి ఉండేది, ఇప్పుడు ఏకంగా రెండు సంవత్సరాలు పట్టింది. ఇదంతా ప్రజలు గమనించరు అనుకుంటున్నారా?..మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఎమ్మెల్యే కు సూటి ప్రశ్న..

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి...

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్దపడటం సారి కాదని దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరుకుంటూ రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ నేడు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ హమాలీ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహిస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు, చంపడాలు, బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయాని, సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.హిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని, అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై, బావ వ్యక్తికరణ పై జరిగిన దాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్,కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, సిపిఐ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, ప్రవీణ్,బాలయ్య, కిష్టయ్య, నాగేశ్వర్, శ్రీనివాసులు, జంబూ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడుపడుతాయి

**ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

(ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మున్సిపల్ నిపరిధిలోని గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి కబడ్డీ, వాలిబాల్, ఖోఖో టోర్నమెంట్ ఎంపికలకు ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థిని,విద్యార్థులు క్రీడల్లో ముందుండి రాణించాలని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా, ఉత్సహంగా ఉంటారని, క్రీడల్లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రానిస్తే సర్టిపికెట్ వస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల్లో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు (క్రీడాకారులకు )టీ షర్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్, సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైసిపి శ్రీనివాస్ రెడ్డి, కోడూరి రమేష్,ప్రభుత్వ ఉన్నత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గురుకుల విద్యాపీట్ ఉపాధ్యాయులు, వివిధ స్కూల్ల పీ, ఈ, టీ లు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ స్కూల్ల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపునకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలనా..

**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి

ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు

## సుప్రీం కోర్టు జడ్జిని అవమానించిన నింతుడిని కఠినంగా శిక్షించాలి

**రాష్ట్ర కమిటీ రమణ సభ్యులు**



(ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి)

ఇబ్రహీంపట్నంలో కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. సుప్రీంకోర్టు జడ్జి గవాయి మీద ఆర్ఎస్ఎస్ న్యాయవాది రాజేష్ కిషోర్ సనాతన ధర్మమే రాజ్యాంగం అంటూ తన చేతిలో ఉన్న పేపర్లు విసిరేసి మతోన్మాదం నెత్తికెక్కించుకున్న రాజేష్ కుమార్ న్యాయవాది తన బూట్ కాలు విసిరి వేయగా భద్రత దళాలు అప్రమత్తమై అతన్ని కస్టడీ లోకి తీసుకోవడం జరిగింది.అత్యున్నత న్యాయస్థానం జడ్జిపై దాడి చేయడాని ఖండిస్తూ ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్డుపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిందుతుడికి కఠిన శిక్ష విధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడసామేలు, నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్ ఇబ్రహీంపట్నం మండల పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు టౌన్ కార్యదర్శి సిహెచ్ ఎల్లేష్,బి యాదగిరి బాలాపూర్ మండల పార్టీ కన్వీనర్ యాదయ్య,గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్,కెవిపిఎస్ మండల అధ్యక్షులు వీరేశం,వంశీ, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొని దాడి చేసిన రాజేష్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలని మతోన్మాదం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని నినాదాలు చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీఎస్పీ

**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట మండలంలోనీ సమస్యాత్మకమైన గ్రామాలను సందర్శించడం జరిగిందని స్థానిక సంస్థ తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట, చల్మెడ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లోని బిల్డింగ్లను సందర్శించడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పోలీస్ పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై రాజేష్, ఎంపీడీవో రాజీరెడ్డి కార్యదర్శి నరసింహ రెడ్డి వనజ తదితరులు పాల్గొన్నారు. అన్నారు. ఈ మేరకు నిజాంపేట, చల్మెడ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లోని బిల్డింగ్లను సందర్శించడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పోలీస్ పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై రాజేష్, ఎంపీడీవో రాజీరెడ్డి కార్యదర్శి నరసింహ రెడ్డి వనజ తదితరులు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

బుధవారం,
08-10-2025
6


# వీరుడా... నీకు వందనాలు!





## జోడెఘాట్లో సంప్రదాయ పూజలతో కొమురం భీమ్‌కు ఘన నివాళులు

### నివాళులు అర్పించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, అట్లూరి లక్ష్మణ్

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూమి కోసం - భుక్తి, విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన ఆదివాసీ ఉద్యమ వీరుడు కొమురం భీమ్ 85వ వర్ధంతి వేడుకలు ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని జోడెఘాట్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు, రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు సంప్రదాయ పూజలతో కొమురం భీమ్ సమాధి వద్ద పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ముందుగా కొమురం భీమ్ వారసులు, ఆదివాసీ కుల పెద్దలు సమాధి వద్ద పూజలు నిర్వహించారు. లిపెర్సపెన్‌లి దేవతకు మొక్కులు చెల్లించి, భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆచారానుసారం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికార యంత్రాంగం పలు జాగ్రత్తలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా ముందుగా చేరుకొని కొమురం భీమ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం భీమ్ మనుమడు, కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు సమర్పించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు (ఎక్సైజ్, పర్యాటక శాఖ), అట్లూరి లక్ష్మణ్ (గిరిజన శాఖ)లిలి పాల్గొని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించారు. కార్యక్రమంలో ఎంపీ గెడం నాగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆత్రం సుగుణక్క, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ సుబాష్ పాటిల్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అటవీ శాఖ అధికారి నిరజ్ కుమార్, అదనపు ఎస్పీ చిత్త రంజన్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భీమ్ త్యాగాలు, పోరాటం, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన చూపిన దారి సమానత్వం, న్యాయం, హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు.

# వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం

### ఇతిహాసాల్లో మొదటిది రామాయణం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త- మెదక్ జిల్లా ప్రతినిధి**



వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ,ప్రైవేటుబ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ బ్యాంకు అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా బ్యాంక్ అధికారులతో గూగుల్ మిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ సంవత్సరం అధిక మొత్తం కంటే ఎక్కువగా వర్షాలు పడడం వల్ల ఖరీఫ్- రబి సీజన్లో సమృద్ధిగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ మాసం కల్లా 80 శాతం రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ప్రతి బ్రాంచ్ ను,ప్రతి సెక్టార్ ను టార్గెట్ గా చేసుకొని నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయ ,పారిశ్రామిక, స్వయం సహాయక ,ముద్ర, ఎమ్మెస్ ఎంఈ, సూక్ష్మ, చిన్న ,మీడియం ఎంటర్ప్రైజెస్, ల నిర్దేశించిన రుణాలను ఆర్బిఐ నిబంధనల మేరకు, ప్రజా అవసరాల కొరకు అందించాలన్నారు. బ్రాంచ్ ల వారీగా బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి నిర్దేశించిన రుణాల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ డిఆర్డిఏ శ్రీనివాసరావు, బ్యాంక్ అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు




# సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై జిల్లా కేంద్రంలో కళాజాత

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం భువనగిరి బస్టాండ్ ఆవరణంలో డ్రగ్స్ రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై తమ ఆట పాటలతో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కళాజాత కార్యక్రమం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి టౌన్ సిఐ రమేష్,ఎస్సైనరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన ప్రజలు పడవద్దని, ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని హెచ్చరించారూ. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్. హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు. రాచకొండ రంగన్న, మా పల్లె శంకర్, మందుల కృష్ణ, ఎండి జాంగిర్, గొల్లపల్లి కిట్టు, పాశం రాములు,బోనాల నరేందర్, తాటిపాముల శంకర్, మైసూర్ల సురేష్, గుండెల లింగసామి, ఎర్రచరణ్ రాజ్, భూపతి సిద్దులు యాట సంధ్య, సుడి లావణ్య, జగజ్ జ్యోతి, పాల్గొన్నారు.

# ఉత్తర ప్రదేశ్ మధోన్మాదుల చేతుల్లో కాంగ్రెస్ నాయకుడు హరి ఓం హత్య

### హత్యను నిరసిస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో హరి ఓమ్‌కు ఘనంగా నివాళులు

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**



ఉత్తరప్రదేశ్ కు చెందిన దళిత యువకుడైన హరి ఓం ను మతోన్మాదులు అతనిపై ముఖ దాడి చేసి హత్య చేసినందుకు నిరసిస్తూ యాదాద్రి జిల్లా కేంద్రంలో భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ ఎస్ యు ఐ) భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు గొల్లపల్లి వినయ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మసూద్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అతని చిత్రపటానికి పూలమాలవేసి పరకాల సంతాపాన్ని తెలిపింది. ప్రగతి నగర్ పద్మజ హాస్పిటల్ వద్ద ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో రాయెబరేలి లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాహుల్ గాంధీ వీరాభిమాని హరి ఓమ్ ను కొందరు మతోన్మాదులు మూక దాడి చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ హరి ఓమ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని నివాళులర్పించి మాట్లాడుతూ దళిత యువకుడైన హరియోంను మూకదాడిలో చంపి హత్య చేసిన కేసులో ఎన్ఎస్‌యుఐ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి న్యాయం కోసం పోరాడుతుంది. యోగి ఆదిత్యనాథ్ పాలనలో బహుజనుల హత్యలను ఇక సహించబోము.రాయ్‌బరేలిలో హరి ఓం మూక హత్య మానవాళి సిగ్గుపడేలా చేసిందన్నారు. తన ప్రాణాలను కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ పేరును వాడుకుంటున్నప్పుడు, చెడ్డ వ్యక్తులు "మేము బాబా నుండి వచ్చాము" అని అంటున్నారు. ఇది యోగి రాజ్ యొక్క నిజమైన ముఖం అని వివశించారు.న్యాయం చేయడానికి బదులుగా, యుపి పోలీసులు నిందితులపై 'ఉద్దేశపూర్వకంగా హత్య' నేరాన్ని మోపారు, తద్వారా హంతకులు కొన్ని రోజుల్లో బయటకు వస్తారు. ఈ జాతి ఆధారిత హింస మరియు ద్వేషపూరిత నమూనాలను మేము అమలు చేయనివ్వము. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హరియోమ్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షఫిక్ అహ్మద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ పిట్టల బాలరాజ్ మహమ్మద్ జలీల్ అలీమ్ శరత్ రాఘవ వరుణ్ కాసిఫ్ దిలీప్ శివ కిరణ్ రిజ్వాన్ అభినవ్ కార్తీక్ వరుణ్ తేజ్ మణికంఠ సుభాష్ మల్లికార్జున్ చింటూ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

# పటిష్టంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం, 2005, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాలపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన చట్టం అమలులోకి వచ్చినందుకు ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు ఆర్‌టిఐ వారోత్సవాన్ని జరుగుతాయన్నారు.ఈ వారంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్లు మరియు మండల ప్రధాన కార్యాలయాలలో అన్ని విభాగాలలో ఆర్ టీ ఐ దినోత్సవ వేడుకలు 2025 నిర్వహించాలని అన్నారు.

# హైదరాబాద్‌లో ఎండావాన పరిస్థితి

### పలు చోట్ల ఉదయం వర్షం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వింత పరిస్థితి నెలకొంది. ఒకే సారి ఎండ, వాన జనాల్ని ఆశ్చర్య పరిచాయి. ఓ ప్రాంతంలో ఎండ, మరో ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాధారణంగా వాన పడుతున్నపుడు ఎండ ఉండదు. ఒక వేళ ఎండ కొట్టినా కొన్ని నిమిషాల్లోనే మబ్బులు కమ్మేస్తాయి. కానీ, సోమవారం ముందెన్నడూ లేని విధంగా ఓ వైపు వాన పడుతుంటే మరో వైపు ఎండకాసింది. అది కూడా గంటకు పైగా ఈ వింత పరిస్థితి చోటు చేసుకుంది. దీంతో జనం ఆశ్చర్యపోయారు. ఆ దృశ్యాన్ని యువత తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అలసత్వానికి తావివ్వకూడదు

### అవకతవకలకు పాల్పడితే చట్టపర చర్యలు తప్పవు

### హెచ్చరించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**




మహిళ సంఘాల ద్వారా కోటిమంది ని కోటీశ్వరులను చేయాలన్న దృక్పథంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2025-26, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పొరపాట్లకు తావివ్వకుండా, అవకతవకలకు పాల్పడితే చట్టపర చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2025-2026, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు, పకడ్బందీ నిర్వహణ కోసం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , సంబంధిత అధికారులతో వరి కొనుగోలు సన్నాహక సమావేశంలో అధికారులకు శిక్షణ తరగతులను కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముందస్తుగా రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. కోటి మందిని కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో జిల్లాలో ఎంపిక చేసిన మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.ఐకెపి, సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా 322 కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు, ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించిన కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో వారు పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాఇచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. . ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు. 'ఏ' గ్రేడ్ వారి ధాన్యం క్వింటా కు రూ.2389/-, సాధారణ రకం క్వింటాకు రూ: 2369/- చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,డిసిఓ శ్రీధర్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరికృష్ణ, డిఏఓ రమణ రెడ్డి, సివిల్ సప్లై రోజారాణి, , తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం



(మొదటి పేజీ తరువాయి)..

నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఇక మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల వివాదంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఆరా తీశారు. అయితే తాను చేసిన వ్యాఖ్యలు మంత్రి అడ్లూరిని ఉద్దేశించినవి కావని పొన్నం వివరణ ఇచ్చినట్లు తెలిసింది.

నేడు హైకోర్టు వద్ద బీసీ నేతల మోహరింపు..

బీసీ రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టులో విచారణ జరగనున్న సమయంలో బీసీ నాయకులు, సంఘాల నేతలు, న్యాయవాదులు పెద్ద ఎత్తున కోర్టుకు అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నేతల సమావేశంలో నిర్ణయించారు. మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పార్టీ బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టులో తీర్పు అనుకూలంగా వస్తుందన్న విశ్వాసాన్ని నేతలు వ్యక్తం చేశారు. అయితే పిటిషన్‌ను కొట్టివేయకుండా రాజ్యాంగ ధర్మాసనానికి ఇచ్చే అవకాశమూ ఉందన్న అభిప్రాయాన్ని కొందరు నేతలు వ్యక్తం చేశారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా కేసులో ఇంప్లీడ్ అయిన వారి వివరాలు ఇవ్వాల్సిందిగా పార్టీ నేతలకు మీనాక్షీ నటరాజన్ సూచించారు. వాదనలు జరిగే సమయంలో వారంతా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా.. బీఆర్ఎస్ నుంచి ఒక్క నేత కూడా కేసులో ఇంప్లీడ్ కాలేదని, బీజేపీ నుంచి ఆ పార్టీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాత్రమే ఇంప్లీడ్ అయ్యారనే అంశం ప్రస్తావనకు వచ్చింది. దీంతో బీసీల పట్ల బీజేపీ, బీఆర్ఎసలకు ఉన్న చిత్తశుద్ధి ఇదీ అని మహేశ్‌గౌడ్ వ్యాఖ్యానించారు.

## కురుమ మారుతి కుటుంబానికి కుల సంఘం ఆర్థిక సహాయం అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ చిన్న రాంపూర్ గ్రామంలో గత మూడు నాలుగు నెలల క్రితం కురుమ మారుతి అనే కురుమ కులానికి సంబంధించిన వ్యక్తి గుండె పోటుతో తో మరణించడం వలన మంగళవారం నాడు బాన్సువాడ డివిజన్ కురుమ కుల సంఘం తరఫున వారి కుటుంబానికి ఎంతోకొంత సహాయం అయితదని చెప్పేసి వారికి బాన్సువాడ డివిజన్ కురుమ కుల సంఘం తరఫున 11 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువగడ్డ పార్వగొండ, బాన్సువాడ డివిజన్ కురుమ సంఘం అధ్యక్షులు గంగుల గంగారం, కామారెడ్డి జిల్లా కురుమ సంఘం యూత్ ఇంచార్జ్ జల్దీవార్ రమేష్, జుక్కల్ నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ హోటల్ సాయినాథ్, బాన్సువాడ కాంసెన్సీ కురుమ సంగం యూత్ కార్యదర్శి బీరప్ప, బాన్సువాడ డివిజన్ కురుమ సంఘం యూత్ సహాయ కార్యదర్శి కురుమ రఘు, బాన్సువాడ మండలం కురుమ సంఘం అధ్యక్షుడు బీరుగొండ, అలాగే బీర్కూరు మండలం కురుమ సంఘం అధ్యక్షుడు బాన్సువాడ, బీరుగొండ, బీర్కూరు మండలం కురుమ సంఘం అధ్యక్షుడు బాన్సువాడ పీరు గొండ, భారంగ్‌ఏ డి గి కురుమ సంఘం అధ్యక్షులు లక్క పల్లి శ్రీనివాస్, అంకోల్, సాయన్న, కుల పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డిఅన్నారు. వర్ని, చందూర్, మోస్రా మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. మరికొన్ని రోజుల్లో జరుగనున్న లోకల్ బాడీ ఎలక్షన్లపై కులంకషంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. పర్యటనలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని డీసీవో రామ్మోహన్‌రావు సూచించారు. బాన్సువాడలో వరిధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభానికిముందుగాఅవసరమైన ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. బాన్సువాడ , నస్రుల్లాబాద్, బీర్కూర్, మండలాల పరిధిలోని పీఏసీఎస్ కార్యదర్శులు, సిబ్బంది, ట్యాబ్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ.. గ్రేడ్ 'ఏ' రకం వరికి క్వింటాలుకు రూ. 2,389, సాధారణ రకం వరికి రూ. 2,369మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు.ధాన్యం తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఇబ్బందులు రానీయకుండా తక్షణమే కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్, క్లస్టర్ ఈఅధికారి కవిత, అధికారులు నర్సింలు, నాగరాజు, సాయినాథ్, సృజన్, అలీమొద్దీన్, సొసైటీ కార్యదర్శులు జకీర్ హుస్సేన్, విఠల్, శ్రీనివాస్, భూమయ్య, వెంకట్, మోహన్,తదితరులు, పాల్గొన్నారు.




## 108 అంబులెన్సులు ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ డివిజన్ పరిధిలోనిబిచ్కుంద మండలం బండ రెంజల్ గ్రామానికి చెందిన స్రవంతి నిండు గర్భిణీని పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ లో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు అత్యవసరంగా నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో అంబులెన్స్ లోనే మహిళ ప్రసవించిన సంఘటన బాన్సువాడ నియోజక వర్గం లో చోటుచేసుకోంది. వివరాల్లోకి వెళ్లితే.. స్రవంతి నిండు గర్భిణీ. మంగళవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు కాల్ చేశారు. సమయానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది సదరు మహిళను బాన్సువాడ ఏరియా ఆసుపత్రి కి తరలించేందుకు మహిళను తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్తున్న క్రమంలో ఆమెకు మార్గమధ్యలోనే నొప్పులు ఎక్కువ అవడంతో సిబ్బంది అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు. పుట్టిన శిశువుతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉందని ఈఎంటీ బాల్ రాజ్, పైలెట్ రామారావులు తెలిపారు.

## గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు కొమురంభీం అని నాయక్‌పోడ్ సంఘంకామారెడ్డిజిల్లాఉపాధ్యక్షుడుపెంకటిగణేష్అన్నారు. బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలోని ఆదివాసీనాయకులు, గిరిజనసంఘసభ్యులఆధ్వర్యంలో మంగళవారం కొమురం భీం వర్ధంతిని నిర్వహించారు. విప్లవ వీరుడు కొమురం భీం విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంకటి గణేష్ మాట్లాడుతూ.. జల్, జంగల్ జమీన్ నినాదంతో ఆడబిడ్డల హక్కుల కోసం, గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గోండు వీరుడు కొమురం భీం అని అన్నారు. ఆయన దేశానికి గర్వకారణమని, గిరిజనుల ఆత్మగౌరవ ఉద్యమాలకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి కొంకి గణేష్, సంఘ అధ్యక్షుడు కొంకి సాయిలు, సభ్యులు గంగాధర్, పోచయ్య, శుభాష్, చిరంజీవి, రాజు, లింగం, ప్రవీణ్, సాయిరాం, శ్రీకాంత్, గ్రామ పెద్దలు, తదితరులు,పాల్గొన్నారు.

## జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది

### మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

హైదరాబాద్: జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశా భావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణెళిష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ , దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది

## పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

హైదరాబాద్: హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

## జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

హైదరాబాద్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటిం చిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు.. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేం దుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానిం చారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

## రెండేళ్లలో తుమ్మిడిహట్టి..



(మొదటి పేజీ తరువాయి)..

కాలువ (ఎస్ఎల్ బీసీ) టన్నెల్, అలాగే కాళేశ్వరం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయని తెలిపా రు. మైలారం నుండి 71.5 కిలోమీటర్ల గ్రావిటీ కాలు వ,14 కిలోమీటర్ల సొరంగం ద్వారా సుందిల్లకు నీరు తరలిస్తారని, మరో మార్గం ప్రకారం మధ్యలో పం పింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఎల్లంపల్లి ద్వారా నీటిని మళ్లించడం జరుగుతుందన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాం క్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూగర్భ ఎస్ఎల్ బీసీ టన్నెల్ తెలంగాణ నీటి పారుదల నిర్మాణంలో కీలక భాగమని, ఇది శ్రీశైలం జలాశయాన్ని కరవు ప్రాంతాలతో అనుసంధానిస్తూ 43 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ ద్వారా వేల ఎకరాల వ్యవసాయ భూములకు కృష్ణా నదీ జలాలను అందించడానికి రూపొందించబడిందని చెప్పారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జాతీయ సంస్థలు, నిపుణ సంస్థలను పునరుద్ధరణ పనుల్లో పాల్గొనమని కోరామని చెప్పారు. ప్రముఖ ఐఐటీ ప్రధాన సాంకేతిక భాగస్వామిగా వ్యవహరించే అవకాశం ఉందని, ఇది తెలంగాణ నీటి పారుదల శాఖకు చెందిన చీఫ్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) తో కలిసి పని చేస్తుందని వివరించారు.

### సవివరమైన నివేదికలను సిద్ధం చేయాలి :

న్యాయ పరమైన అంశాల పరంగా కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ - 2 (కెడబ్ల్యూడీటీ- 2) ముందు జరుగుతున్న విచారణల పురోగతిని సమీక్షించారు. సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తెలంగాణ వాదనలు ముగించారని, ఆంధ్రప్రదేశ్ తమ సమర్పణలను ప్రారంభించిందని తెలిపారు. ప్రతి సమావేశానికి సంబంధించిన సవివరమైన నివేదికలను సిద్ధం చేయాలని, ఢిల్లీలోని న్యాయ బృందంతో, రాష్ట్ర సుప్రీంకోర్టు న్యాయవాదులతో సమన్వయం సాధించాలని, వాదనల్లో ఏకరూపత ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్టు పురోగతిని కూడా సమీక్షించారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) ను సంప్రదించి నీటి కేటాయింపు, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టిఏసీ) ఆమోదం కోరిందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు శాఖ ప్రధాన ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో ఒకటని అన్నారు. ప్యాకేజీ- 6, అదనపు మూడవ దశ ప్యాకేజీలకు ఆమోదం లభించిందని తెలిపారు.

### భూ సేకరణ పరిహారంగా రూ.33 కోట్లు :

భూ సేకరణ పరిహారంగా రూ. 33 కోట్లు తక్షణమే విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. అన్ని సవరించిన అంచనాలను (ఆర్ఈలు) ఈ నెలలోనే ఆమోదించాలని సూచించారు. దేవాదుల ప్రాజెక్టు గణనీయమైన భౌతిక పురోగతి సాధించిందని, త్వరలోనే భూస్థాయి ఫలితాలను ఇస్తుందని పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టుపై సమగ్ర సమీక్షా నివేదిక సిద్ధం చేయాలని, ఇందులో భౌతిక పురోగతి, నిధుల వినియోగం, పెండింగ్ పనులు ఉండాలని ఆదేశించారు. ఇంటర్-స్టేట్ వాటర్ రిసోర్సెస్ (ఐఎస్‌డబ్ల్యూఆర్డ్), చీఫ్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) బలోపేతం సమర్థవంతమైన రూపకల్పన, పర్యవేక్షణకు అత్యవసరమన్నారు. వర్షాకాలం తగ్గుముఖం పట్టడంతో అన్ని ప్రధాన రిజర్వాయర్లు నిండుగా ఉంచాలని, హైడ్రాలజికల్ సీజన్ ముగిసే వరకు టెలీమెట్రీ ఆధారిత పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

TIMES OF VARTHA (08-10-2025)_times of varha main (13-2).qxd 10/8/2025 6:28 AM Page 8

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించను న్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు





విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.

# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.



# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు



స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రోడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి




విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.




# గృహిణి అని గర్వగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ



## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో..నానిఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్

కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (SMAT) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి.ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. IPL 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024-25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు. ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు.

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం

వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది.వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది.వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999